# పునరావృతం

యస్.కె.నాగేశ్వరరావు



విశాఖపట్నం కాంప్లెక్స్‌లో నర్సీపట్నం బస్సుని చూడగానే మాధవరావే నా కళ్ళెదుట నిలిచినంత ఆనందమయ్యింది.

బస్ కదలడానికి మరికొంత టైము వుందని తెలిసినా, కిటికీ ప్రక్క సీటుకోసం వేగంగా నడిచి, బస్సెక్కాను.

లక్కీగా కండక్టర్ వెనుకున్న సీటు విండో పక్క ఖాళీగా కనిపించింది. జిప్ బ్యాగుని పై ర్యాకులో పడేసి, సీట్లో రిలాక్సింగ్‌గా కూలబడ్డాను.

పాతికేళ్ళ తర్వాత మాధవరావుని చూడబోతున్నాననే సంతోషం నన్నావరించుకొని

[illegible] మధ్యలో వాడు ప్రేమ [illegible] ఉన్న ఊర్నుంచి దూరంగా [illegible] ఈ మధ్యకాలంలో మా మధ్య [illegible] అవిచ్ఛిన్నంగా సాగుతూనే వుంది.

చాలాసార్లు, వాణ్ణి కలవడానికి ప్రయత్నమైతే చేశాముగానీ, నా ఉద్యోగ జీవితం, కుటుంబ బాధ్యతలు అందుకు వీలు కలిగించలేదు. నాలాగే వాడూ నన్ను కలిసేందుకు కనీసం ప్రయత్నం చేయడానికి కూడా వీలులేదు. కులాంతర వివాహం చేసుకోవడం వల్ల మాధవరావు తన ఇంటిని, కన్నవాళ్లని, చివరకు 'తన కులాన్ని' కూడా వదిలేసుకోవడమే దానికి కారణం.

'జననీ జన్మభూమిశ్చ' అంటారుగా... అయితే వాటికంటే మిన్నయైన స్వర్గాన్ని తన వెంట అందర్నీ వదిలేసుకుని వచ్చిన 'వ్యక్తి'లోనే చూసుకున్నాడేమో?!... నర్సీపట్నంలో. వాడు హ్యాపీగానే వున్నాడనుకుంటున్నాను ఇంతకాలం.

కాకపోతే రెండ్రోజుల క్రితం వాడి దగ్గర్నుంచి వచ్చిన ఉత్తరం కాస్తా వాడేదో ఆందోళనకర పరిస్థితిలో ఉన్నట్టు సూచనప్రాయంగా తెలపడంతో నా భృకుటి ముడివడింది.

'ఒరే రామూ! పాతికేళ్ల క్రిందట నేనూ, ఆమే చేసిన తప్పున్నే మా పుత్రరత్నమూ చెయ్యబోతున్నాడు. నా మాట వినడం లేదు. మా గురించి తెలిసిన వాడివి, బాల్యమిత్రుడివి... నువ్వే వచ్చి ఈ సమస్య పరిష్కరించాలి'. ఇదీ మాధవరావు ఉత్తరంలో సారాంశం.

దళితవాడలో పుట్టిన మాధవరావు అగ్రహారంలోని అమ్మాయిని ప్రేమించి ఆ రోజుల్లో పెద్ద సాహసమే చేశాడని అందరూ అన్నారుగానీ, నేను మాత్రం ఆ సాహసి వాడు కాదు, ఆ అమ్మాయేనంటాను! ఇప్పటికీ అదే భావం నాలో...

మాధవరావు నా బాల్య స్నేహితుడే అయినా వాడ్ని మా ఇంట్లో వీధి అరుగు దాటి వరండాలోనికి తీసుకెళ్లడానికే తొలి రోజుల్లో పడ్డ అవస్థలు, ఇంట్లో వాళ్ల నుంచి ఎదుర్కొన్న ప్రతిఘటనలు అన్నీ ఇన్నీ కావు.

అలాంటిది... ఆ అమ్మాయి వాడిని ఏకంగా తన జీవితంలోనికే ఆహ్వానించిందంటే, ఆమె తెగువ... సాహసం... పోరాటతత్వం మాటల్లో చెప్పలేనిదని నా అభిప్రాయం.

నాకూ, మాధవరావుకూ డిగ్రీలో దోస్తు కస్తూరి.

ఆరిళ్ళ అగ్రహారం అనే, గొప్ప సంప్రదాయ వాదుల ప్రాంతంలోనికి దళితులనేవారు అడుగుపెట్టడానికి సైతం జంకే కాలంలో కస్తూరి తన ఇంటికి మాధవరావుని ఆహ్వానించిందో రోజు. అప్పటికి ఫైనలియర్ పరీక్షలు అయిపోయాయి.

అప్పుడు ఆ ఇంట మాధవరావుకు పరాభవం, అవమానం జరగడం... అందుకు ప్రతిగా ఎలాగైనా సరే మాధవరావు చేయి అందుకుంటానని ప్రతిజ్ఞలాంటిది చేయడం... ఈ సంగతి తెలిసి అగ్రహారం, దళితవాడ రెండూ అగ్రహారంతో పోటెత్తిన సంద్రాలవ్వడం క్షణాల్లో జరిగిపోయాయి.

చివరికి ఎవరికి వాళ్ళు తమ బంగారాన్ని జాగ్రత్త చేసుకోవాలనుకున్నారు. కానీ వాళ్ళ ప్రయత్నాలకు పురిట్లోనే సంధి కొట్టించి ఓ రాత్రికి రాత్రే మాధవరావు, కస్తూరి ఎక్కడికో పారిపోయారు. ఆ తర్వాత కొద్ది రోజులకు తమ తరుపు రెండిళ్ళకూ వాళ్ళ పెళ్ళి ఫోటోలు పంపారు గానీ, అగ్రహారం, దళితవాడల్లో ఆ ఫోటోలు చేరిన మరుక్షణం పొయ్యిలో పడి బూడిదయిపోయాయి.

ఓ రెండు నెలల తర్వాత మాధవరావు నుంచి నాకు ఉత్తరం వచ్చాకే తెలిసింది వాళ్ళు నర్సీపట్నంలో వుంటున్నారని.

కస్తూరితో తన కాపురం సజావుగా వుందని అక్కడ ఇద్దరూ ఉద్యోగాలు చేసుకుంటూ ఓ ఇల్లు అద్దెకు తీసుకొని సుఖవంతంగా జీవితాన్ని గడుపుతున్నామని రాశాడు. నన్ను వీలున్నప్పుడు రమ్మని కోరాడు గానీ, నర్సీపట్నం వెళ్ళడం వీలు పడలేదు.

మాధవరావు కస్తూరిలకు కామన్ మిత్రుడ్ని కనుక వాళ్ళ తాలూకు వాళ్ళు చాలా సార్లు వాళ్ళెక్కడున్నదీ చెప్పమని అడిగారు. తమ అహం మీద దెబ్బతీసి వెళ్ళిపోయిన వాళ్ళిద్దర్నీ ఎలాగైనా పట్టుకొని విడదీసి సాధించాలన్నది వాళ్ళ తాపత్రయం. ఆ సంగతి నాకు తెలుసు కనుక 'నాకేమీ తెలియదని' చెప్పేవాణ్ణి.

ఒకటికి పదిసార్లు అడిగి నాచేత తెలీదనిపించుకున్నా, వాళ్ళలో వాళ్ళిద్దరి ఆచూకి ఎలాగైనా తెలుసుకోవాలని తపన వుంది. మొన్నటికి మొన్న కస్తూరి కుటుంబానికి దగ్గర బంధువు ఒకరు కనిపించి... " ఆ....డ చేసిన వెధవ పనికి నా కూతురు పెళ్ళి చేయడం కష్టమయిపోయిందయ్యా! అది గానీ నా కంటికి కనిపిస్తే ఈ పళంగా తలకాయ తెగ్గోసి పోరేద్దును..." అన్నాడు పళ్ళు కొరుకుతూ.

సాంఘిక ప్రయోజనం కలిగించే సినిమాలు, సామాజిక వికాసం కోసం వచ్చిన మంచి నవలలు... గొప్ప ప్రసంగాలూ ఇవేమీ ఈ మనుషుల మీద ప్రభావం చూపలేనందుకు నాలో కించిత్ బాధ కలిగింది.

ప్రేమించి పెళ్ళి చేసుకోవడం... అందునా కులాంతర వివాహం చేసుకోవడం వాళ్ళింకా పెద్ద తప్పుగానే భావిస్తున్నారు.

ఇక్కడ పరిస్థితులిలా వుంటే, అక్కడ చుట్టూ ఎందరో వున్నా, వాళ్ళిద్దరూ ఎంత ఒంటరి జీవితం అనుభవించారో వూహించడానికే భయమేస్తోంది.

ఎక్కడ మచిలీపట్నం... ఎక్కడి నర్సీపట్నం...

అంత దూరంలో వాడు కస్తూరితో కలిసి సాగిస్తున్న జీవితాన్నెప్పుడూ నేను రంగులు రంగులుగానే వూహిస్తూ వుండేవాణ్ణి.

ప్రేమించడం... ఆ ప్రేమను ఫలవంతం చేసుకోవడం చాలా కష్టమైన పనులన్న సంగతి నాకు తెలుసు. ప్రేమించడం అనేది యవ్వనంలో వున్న వారందరికీ అనువైకవేద్యమైనా, దాన్ని పండించుకోవడంలోనే నూటికి తొంభైమంది పప్పులో కాలేస్తూ వుంటారు.

నా విషయంలోనూ అలాగే జరిగింది.

పెద్దలకు చెప్పి ప్రేమించుకోవడం ఎక్కడా జరగదు. అయితే పెళ్ళి విషయంలో మాత్రం పెద్దల అంగీకారం ఎంతైనా అవసరమే. వారు 'ససేమిరా' అన్న పక్షంలో ఒప్పించే చాకచక్యం వుండాలి. అయినా వారు భీష్మించుక్కూర్చుంటే

### సోనాలి ఆవేదన

సోనాలిబింద్రే కెరీర్ హీరోయిన్‌గా బాలీవుడ్‌లో నాశనం అవడానికి కారణం మహేష్ మంజ్రేకర్ అంటోంది. క్యామస్తీ క్యాధూమ్ వంటి టీవీ షోతో సరిపెట్టుకుంటున్న సోనాలి తెలుగులో మాత్రం ప్రస్తుతానికి బిజీగా ఉంది. సినిమా ఛాన్స్‌ల కోసం దర్శకులను, నిర్మాతలను, హీరోలను టైమ్‌పాస్ ప్రేమికులుగా చేసుకొంటే పర్యవసానం ఇలాగే ఉంటుంది అంటున్నారు బాలీవుడ్ ప్రముఖులు.



తెగించి ప్రేమించిన వ్యక్తిని పెళ్ళి చేసుకొనే గుండె ధైర్యం వుండాలి.

అలాంటి గుండె ధైర్యం మాధవరావు, కస్తూరిలకి వుంది. నేను చేయలేని పనిని, ఆ మాటకొస్తే నాలాంటి వాళ్ళు చాలామంది చేయలేని పనిని వాళ్ళిద్దరూ చేయగలిగినందుకు వాళ్ళ మీద నాకు అపరిమితమైన గౌరవం వుంది.

వాళ్ళెక్కడున్నా సుఖంగా వుండాలనే కోరుకునేవాడిని. కానీ, ఇప్పుడిలా వాళ్ళకి కొడుకు మూలంగా మనస్తాపం కలగడమే భరించలేక పోతున్నాను.

ఈ విషయంలో వాడు కోరుకున్న విధంగా నాకు చేతనైంది చేసి, వాళ్ళని ఆనందపరచాలన్నదే నా ప్రయాణ ఉద్దేశం.

❋ ❋ ❋

బస్సు నర్సీపట్నం చేరేసరికి బాగా ప్రొద్దుపోయింది.

వాడిచ్చిన అడ్రసు ప్రకారం ఇంటి గుర్తులు బాగా చెప్పడంతో ఆటో సరిగ్గా ఆ ఇంటి ముందే ఆగింది.

ఆటో ఇంజన్ శబ్దం విన్న మాధవరావు, కస్తూరి ఇద్దరూ బయటకు వచ్చి నన్ను రిసీవ్ చేసుకొని సాదరంగా ఆహ్వానించారు.


ప్రశాంతమైన వాతావరణంలో నిర్మలమైన కుటీరంలో నివశిస్తున్న జంటవేళ్ళలా వాళ్ళిద్దరూ నా కళ్ళకు కనిపించారు. ఇల్లు కూడా శుభ్రంగా వుండి, సుగంధ పరిమళాలను వెదజల్లుతోంది.

మా ముగ్గురిదీ ఇంచుమించు ఒకటే వయసు.

మాధవరావుని చూస్తుంటే నన్ను నేను అద్దంలో చూసుకుంటున్నట్టుంది. తల బాగా నెరసిపోయింది. చలవకళ్ళద్దాలు, మనిషి కూడా నాకంటే బాగా నలిగిపోయినట్టున్నాడు.

**మాధవన్ బ్యాడ్‌లక్**

తమిళంలో సంచలనం సృష్టిస్తున్న ఆర్.మాధవన్‌కు దక్షిణాదిలో అదృష్టం వరిస్తున్నా, ఉత్తరాదిలో మాత్రం అతనిని దురదృష్టం వెంటాడుతోంది. మాధవన్ హీరోగా నటించిన తొలి చిత్రం రెహానా హై తేరే దిల్ మే, దిల్‌విల్ ప్యార్ వ్యార్ రెండూ ఘోరంగా ఫ్లాప్ అయినాయి. దీనితో బాలీవుడ్ మాధవన్‌ను బ్యాడ్‌లక్ హీరో అంటోంది. కానీ దక్షిణాదిలో మాత్రం అతని కెరీర్ సంతృప్తికరంగా ఉండటంతో మాధవన్ తనకు దిగులులేదంటున్నాడు.



కస్తూరి సరేసరి. మాకంటే రెండు మూడేళ్ళు పెద్ద వయసున్నదానిలా వుంది.

కుశల ప్రశ్నలు అవీ అయ్యాక "లెక్క పెట్టి మరీ ఒక్కడ్నే కన్నారా? ఏం చేస్తున్నాడేమిటి ప్రస్తుతం?" అనడిగాను.

"దేవుడిచ్చింది వాణ్ణొక్కడ్నే. తర్వాత మేము కోరుకున్నా కలగలేదు. బ్యాంకులో క్లర్క్‌గా ఈ మధ్యే పోస్టింగయ్యింది. శ్రీకాకుళంలో చేస్తున్నాడు. రేపెలాగూ ఆదివారంగా ఉదయాన్నే దిగుతాడు. చూద్దువు గాని".

వాడు చెబుతుంటే, కస్తూరి కాఫీలు తెచ్చింది.

"నువ్వూ కూర్చోమ్మా!" కాఫీ అందుకుంటూ అన్నాను.

"స్వచ్ఛమైన అగ్రహారం కాఫీరుచి. చాలా బాగుంది."

"అగ్రహారంలో అగ్రహారం కాఫీ రుచి కాక మా ఇంటి కాఫీ రుచి వస్తుందా?" నవ్వుతూ అన్నాడు మాధవరావు.

నా భృకుటి ముడివడింది. అది గమనించాడు వాడు.

"నీకీ సంగతి తెలీదు కదూ! కస్తూరి నా జీవిత భాగస్వామి అయినంతనే నేను నా ఇంటి పేరుని వదిలేసుకున్నాను. ఈమె ఇంటిపేరే నాకూ, మా వాడికీ..."

"అవునన్నయ్యా! ఈయనే ప్రపోజ్ చేశారు. నేనూ కాదనలేదు" చెప్పింది కస్తూరి.

"ఒక రకంగా ఇలా చేయడం మూలంగా మా వాడు బాగా నష్టపోయాడు. యోగంలో వుందేమో బ్యాంకు జాబైనా వచ్చింది గానీ, లేకపోతే అగ్రవర్ణం పేరిట అలమటించాల్సి వచ్చేది...

కస్తూరీ నేనూ ఇక్కడకొచ్చి స్థిరపడ్డాక మా చదువుకు చెందిన సర్టిఫికేట్లు వుండీ, నేటివిటీ, కాస్ట్ సర్టిఫికేట్లుని ఇక్కడ పుట్టించుకొనే శక్తిలేక ప్రైవేటు ఉద్యోగాల్లోనే ఇంత దాకా నెట్టుకొస్తున్నాం. ఇదే మన ప్రాంతంలో అయితే మా పొజీషన్స్ వేరుగా వుండేవనుకో. కాకపోతే అప్పుడు మేమిద్దరం ఇలా కలిసి కాకుండా విడివిడిగా బ్రతకాల్సొచ్చేది. కొన్ని కావాలంటే కొన్ని వదులుకోవాలిగా...."


చెప్పడం ఆపి నవ్వాడు మాధవరావు.

"మీ ఇద్దరిలో సంకల్ప బలం చాలా గొప్పదిరా! అందుకే పార్వతీ పరమేశ్వరుల్లా చక్కగా కలసిపోయారు. చెట్టు మీద కాయ సముద్రంలో ఉప్పు కలవడం అంటారు... ఇదే! " ప్రశంసాపూర్వకంగా అన్నాను.

"మేమైతే ఇంతవరకూ మా కన్నవాళ్ళకు, అయినవాళ్ళకు దూరంగా వున్నామన్న చింత మినహా, మరో సమస్య లేకుండా జీవించాం. కాకపోతే ఇప్పుడే... " మాధవరావు గొంతు వణికింది.

ఇప్పటి వాళ్ళ సమస్యేమిటో నాకు తెలుసు. ఆ సమస్య పరిష్కారం కోసమేకదా నన్ను పిలిచింది.

రాజేంద్ర కూడా వీళ్ళలాగే కులాంతర





## ఐస్ వీరాభిమాని

భారతీయ క్రికెట్ టీమ్‌లో ఇప్పుడిప్పుడే స్థానాన్ని పదిలపరుచుకుంటున్న 17 ఏళ్ళ వికెట్ కీపర్ పార్థివ్ పటేల్‌కు ఐశ్వర్యారాయ్ అంటే ఇష్టమట. ఫిల్మ్‌స్టార్స్ అంటే క్రేజ్ లేకపోయినా ఐస్ అంటే మాత్రం బోలెడు అభిమానం అంటున్నాడు. ఐశ్వర్యారాయ్ ప్రియుడు సల్మాన్ ఈ విషయం విన్నాడటంటే ఇంకేమైనా ఉందా? క్రికెటర్ అని కూడా చూడకుండా మ్యాచ్ జరుగుతున్న సమయంలోనే మైదానంలోకి వచ్చి మరీ కొట్టగలడు.

వివాహం చేసుకోవాలనుకుంటున్నాడు. మాధవరావు రాసిన ఉత్తరంలో సారాంశం అదే కదా!

"ఇంతకీ రాజేంద్ర పెళ్ళాడదామనుకొని, ప్రేమించిన అమ్మాయెవరు?"

"వాళ్ళు దళితులు..." నా ప్రశ్నకు సమాధానంగా చెప్పాడు వాడు.

పెళ్ళాం ఇంటి పేరుతో తాను అగ్రవర్ణం వాడ్నయినట్టు ఆ గొంతులో అహంకారం ధ్వనించడంతో నేను ఆశ్చర్యపోయాను.

బ్రహ్మలమ్మాయి కస్తూరి దళితవాడ మాధవరావుని పెళ్ళాడి అగ్రవర్ణం వాడిని చేస్తే, బ్రహ్మలబ్బాయిగా పెరిగిన వీళ్ళబ్బాయి దళితవాడ అమ్మాయిని పెళ్ళాడి తాను దళితుడవుతాడా?... లేకపోతే ఆమెకు తల్లి ద్వారా తనకు లభించిన అగ్రవర్ణాన్ని అంటగడతాడా?

తెలుకొండిలాంటి ప్రశ్నలు నా మెదడులో గుచ్చుకుంటున్నాయి.

బహుశా ఇలాంటి పరిస్థితిలోనే వీళ్ళు చాలా కాలంగా మదనపడుతూ వుండుంటారు.

ఈ పెళ్ళికి ఒప్పుకోకపోతే, తల్లిదండ్రులను ఎదిరించి, ఎగిరిపోయి పెళ్లి చేసుకున్న తెగింపున్న వాళ్ళ రక్తం పంచుకు పుట్టినవాడు కనుక రాజేంద్ర ఆ పని ఖచ్చితంగా చేసే తీరుతాడు. అప్పుడు మళ్ళీ వీళ్లకు ఒంటరితనం తప్పదు. అదే కదా భయం!

ఇలాంటి భయమే వీళ్ళకు ముందుంటే తమ వాళ్లని వదిలి ఇంతదూరం వచ్చేవాళ్ళా...? అసలు వాళ్ళేమయ్యారో, ఎలా వున్నారోనన్న ఆందోళన కూడా లేకుండా బ్రతికేవాళ్ళా...?

తమ కాలంలో ఆదర్శాలు వల్లించి... వాటిని తు.చ. తప్పకుండా ఆచరించి మరీ... తమ పుత్రరత్నం అచ్చంగా అదే ఆదర్శం బాటలో తమ అడుగుల్లో అడుగేస్తూ నడవాలనుకుంటుంటే హర్షించడం, ప్రోత్సహించడం మానేసి అడ్డం పడాలనుకోవడం నాకు నచ్చలేదు.

అంతవరకూ మాధవరావు పట్ల నాలో వున్న గౌరవం కాస్తా నెమ్మదిగా పల్చబడ్డం మొదలయ్యింది.

ఆ రాత్రి భోజనాలయ్యాక కూడా మాధవరావు ఏదో చెబుతూనే వున్నాడు. కస్తూరి అప్పుడప్పుడూ కలగచేసుకోవడం తప్ప ఆమెది ఈ విషయంలో పెద్ద పాత్రమీ లేదు. ఇంటి పేరయితే ఆమెదేగానీ, ఇంటి పెత్తనమంతా వాడిదేనని నాకర్థమయింది.

అర్ధరాత్రి కూడా గడిచిన తర్వాత తన సొదని ఆపి, "రేపు వాడొచ్చాక మాట్లాడుకుందాం గానీ, పడుకొమ్మంటూ" నన్ను వదిలి వాళ్ళిద్దరూ తమ గదిలోకి వెళ్ళిపోయారు.

నేను ఈ విషయంలో పెద్దగా ఆలోచించాల్సింది ఏమీ లేదనిపించి నిద్రకుపక్రమించాను.

❋ ❋ ❋

రాత్రి నిద్రపోయేసరికి బాగా ఆలస్యం అయ్యిందేమో ఉదయం కాస్త లేటుగా లేచాను. అప్పటికే రాజేంద్ర వచ్చి వున్నాడు.

కాలకృత్యాలు స్నానం అవీ కానిచ్చేసరికి కస్తూరి టిఫిన్, కాఫీ అందించింది. అవి పూర్తి చేశాక, రాజేంద్రతో పాటు మాధవరావు నేనున్న గదిలోకొచ్చారు.

"నమస్తే అంకుల్!" అన్నాడు రాజేంద్ర వందనంగా చేతులు జోడించి.

"మావాడు" అని పరిచయం చేశాడు మాధవరావు.

కుర్రాడు ముమ్మూర్తులా కస్తూరి పోలికే. మంచి రంగు, కర్లింగ్ హెయిర్. చాలా హేండ్సమ్‌గా వున్నాడు.

"ఎలా వుంది బాబూ! నీ జాబ్, లైఫ్?" అడిగాను

"బాగుందంకుల్!"


"అన్నట్టు నువ్వు ప్రేమించినమ్మాయి పేరేమిటి?"


"నైటింగేల్"

"మంచిపేరు... అవునూ... నువ్వు బ్రహ్మణుడవై వుండి ఆ పిల్లనెందుకు ప్రేమించావ్?"

నా ప్రశ్న నాకే కృతకంగా అనిపించింది. మాధవరావు తృప్తికోసం అడగక తప్పలేదు.

"కులాలు... మతాలూ.... ఆస్తులు... అంతస్తులు.. నక్షత్రాలూ... జాతకాలూ... ఇవన్నీ





చూసుకొని ప్రేమించుకుంటే అది ప్రేమవుతుందా అంకుల్? మేమిద్దరం ఒకే కాలేజీలో కలిసి చదువుకున్నాం. మా అభిప్రాయాలూ, అభిరుచులూ కలిసాయి. మా మనసు పొరల్లోంచి ఒకరిపట్ల ఒకరికి ప్రేమ పుట్టుకొచ్చింది..."

'చాలా బాగా చెప్పావ్!" మనసులో అనుకున్నాను. కుర్రాడు వెరీ షార్ప్. అతనిలో ప్రవహించే రక్తం అలాంటిది మరీ.

"ప్రేమించినమ్మాయినే పెళ్ళాడాలన్న రూలేమిటి? మీ అమ్మా, నాన్న చెప్పినట్టే మీ కులం అమ్మాయినే చేసుకుంటే మంచిది కదా?!"

మరో చెత్త ప్రశ్నని సంధించానతనిపైన. ఈ ప్రశ్న వేసినందుకు మాధవరావు నా వంక మెచ్చుకోలుగా చూశాడు. అలా వాడు చూడ్డం నాకు పిచ్చి కోపం వచ్చింది గానీ, సమయం కాదని సంభాళించుకున్నాను.

"అసలు పెళ్ళి చేసుకోనే ఉద్దేశం లేనప్పుడు ప్రేమిచడం ఎందుకు అంకుల్? టైమ్ పాస్ కోసమా? అందుకోసమే అయితే బయట చాలా, రిక్రియేషన్స్ వున్నాయి కదా! ఒకమ్మాయిని పెళ్ళి ఉద్దేశం లేకుండా ప్రేమించి, ఆనక ఆమెని ఉసూరు పెట్టేకంటే, ఆత్మహత్య చేసుకోవటం చాలా బెటర్! ఎందుకంటే ప్రేమని బ్రతికించుకోలేని వాడు ప్రేమ పేరుతో వంచన చేసేవాడు బ్రతికీ చచ్చినవాడితో సమానం కనుక..."

రాజేంద్ర సమాధానం నన్ను కొరడాలా తాకింది. ఆ బాధతో కాసేపు లోలోపలే విలవిల్లాడాను. మాధవరావు పరిస్థితి కూడా డిటోయే. వాడి ముఖం మ్లానమైపోయివుంది.

"సో...ఆ అమ్మాయినే పెళ్ళాడాలన్న నీ నిర్ణయంలో మార్పు లేదు. కాదంటే నీ వాళ్లను సైతం దూరం చేసుకోగలవ్... అంతేనా?"

"సెంట్ పర్సంట్ అంకుల్!"

రాజేంద్ర అంత స్పష్టంగా చెప్పడంతో మాధవరావు కోపంగా ఏదో అనబోతూ ముందుకొస్తుంటే వాణ్ని, వారించి గదిలోంచి బయటకు తీసుకువచ్చేశాను.

"వాడు...వాడు..." దెబ్బ తిన్న పులిలా పౌరుషపడిపోతూ గింజుకున్నాడు మాధవరావు కాసేపు.

"వాడు ఏం తప్పుగా మాట్లాడాడని అలా ఇదైపోతున్నావ్? తన నిర్ణయం ఎలాంటి ముసుగు లేకుండా చెప్పాడు అంతే కదా!..."

చూడు మాధవా! ఇంత కాలం మీ పట్ల నాకు చాలా గౌరవం వుంది. ఎందుకంటే ప్రేమను పండించుకోవడంలో ఎవ్వరూ చేయని సాహసం మీరు చేశారని... పాతికేళ్ళ క్రిందటే యాభై ఏళ్ళు ముందుకు మీ ఆలోచనలు సాగాయని...

కానీ, మీ కొడుకు విషయంలో వందేళ్ళు వెనక్కి వెళ్ళిపోయిన మీ ఆలోచనా విధానం గురించే బాధగా వుంది....

ఇంతకాలం ఎవ్వరికీ చెందకుండా ఒక చుట్టం, పక్కం లేకుండా ఒంటరి జీవితాన్ని వెళ్ళదీశారు. ఈ పెళ్ళి కాదంటే అదే బ్రతుకు మీకు కంటిన్యూ అవుతుంది. నా నిర్ణయం ఏమిటంటే మీ ఇద్దరూ కలసి మీ వాడి నిర్ణయాన్ని గౌరవించండి... దానికంటే ముందు ఇంతకాలం వాడి దగ్గర దాచి వుంచిన మీ గతాన్ని మొత్తం పరిచి పెట్టండి..."

నేను చెప్పడం పూర్తి చేసి, మాధవరావు వంక చూశాను.

ఆ ముఖంలో గిల్టీ ఫీలింగ్ కనిపించింది.

అందరికీ వస్తానని చెప్పి, వెంటనే బయలుదేరిపోయాను.

మాధవరావు నా వెంట బస్టాండుకు వచ్చాడు.

విశాఖపట్నం వెళ్ళే బస్సు రెడీగా వుంది.

"నన్ను నువ్వు ఏ ఉద్దేశ్యంతో పిలిచావో దాన్ని నేను ఫుల్‌ఫిల్ చేయనందుకు బాధగానే వున్నా, ఒక యువతరం ప్రతినిధిని నీ కొడుకు రూపంలో కన్నులారా దర్శించినందుకు ఆనందంగా వుంది. నీకు ఎదురైన సమస్యలే వాడికీ ఎదురౌతాయనే బెంగ వద్దు. ఎదుటి వాడికి హాని చెయ్యని ఏ పనయినా సంపూర్ణంగా విజయవంతం అవుతుంది. అందుకు మీ దంపతులే సాక్షి కదా! పెళ్ళికి శుభలేఖ పంపు నా భార్య, పిల్లల్తో సహా వచ్చి నాల్రోజులుండి వెళ్లాను... శెలవ్!" మాధవరావుకి చెప్పి కదలబోతున్న బస్సు ఎక్కేశాను.

నేను నర్సీపట్నం నుంచి వచ్చేసిన వారం తిరక్కుండానే మాధవరావు నుంచి పాజిటివ్ రెస్పాన్సు వచ్చింది. ఈ సారి కూడా చరిత్ర పునరావృతం అయినా, మాధవరావు - కస్తూరి దంపతులు తమ జీవితాల్లో కోల్పోయిన దానిని, రాజేంద్ర దంపతులు కోల్పోకుండా దక్కించుకున్నందుకు చాలా ఆనందంగా వుంది.

❋

## ఉదయ్ ఇన్స్పిరేషన్

ఉదయ్‌కిరణ్‌కు రాజశేఖర్ ఇన్స్పిరేషన్ అంటున్నారు. దీనికి కారణం ఉదయ్‌కిరణ్ కూడా రాజశేఖర్‌లాగే షూటింగ్‌లకు, సమా వేశాలకు లేటుగా రావడం, అతన్ని సభలో ఏదైనా ప్రసంగించమని అడిగితే ఎంతో ఉన్నతంగా మాట్లాడాలనుకొని తడబాటుతో చెప్పిందే మళ్ళీ చెప్పి జనాలను విసిగించడం వంటి రెండు విష యాల్లో ఉదయ్‌కిరణ్‌కు రాజశేఖర్ ఇన్స్పిరేషన్ అంటున్నారు టాలీవుడ్ ప్రముఖులు.

## అదృష్టం

అమృతా అరోరా తన అదృష్టానికి తెగమురిసిపోతోంది. సుభాష్ ఘయ్ చిత్రానికి ఈమెను బుక్ చేసుకోవడంతో అమృతకు ఒళ్ళు పులకరిస్తోంది. గోవిందా-సంజయ్‌దత్‌ల కాంబినేషన్‌తో ఆ చిత్రం రూపొందుతోంది. సుభాష్‌ఘయ్ లాంటి వ్యక్తి బ్యానర్‌లో నటించడం అందరికీ లభించదు. మళ్ళీ మరోసారి సుభాష్ తన చిత్రంతో బాలీవుడ్‌లో సంచలనం సృష్టించగలడని నొక్కి చెబుతోంది.

